# కీర్తన 59

ప్రధాన గాయకునికి. అల్‌తష్హేతు అను రాగముమీద పాడదగినది. దావీదును చంపుటకు సౌలు పంపినవారు
ఇంటియొద్ద పొంచియున్నప్పుడు అతడు రచించినది అనుపదగీతము.

నా దేవా, నా శత్రువులచేతిలోనుండి నన్ను తప్పింపుము. నామీద పడువారికి చిక్కకుండ నన్ను
ఉద్ధరించుము
2 పాపము చేయువారి చేతిలోనుండి నన్ను తప్పింపుము. రక్తాపరాధుల చేతిలోనుండి నన్ను రక్షింపుము
3 నా ప్రాణము తీయవలెనని వారు పొంచియున్నారు. యెహోవా, నా దోషమునుబట్టి కాదు నా
పాపమునుబట్టికాదు; ఊరకయే బలవంతులు నాపైని పోగుబడియున్నారు.
4 నాయందు ఏ అక్రమమును లేకున్నను వారు పరుగులెత్తి సిద్ధపడుచున్నారు; నన్ను కలిసికొనుటకై
మేల్కొనుము.
5 సైన్యములకధిపతియగు యెహోవానైన దేవా, ఇశ్రాయేలు దేవా, అన్యజనులందరిని శిక్షించుటకై
మేల్కొనుము; అధికద్రోహులలో ఎవరిని కనికరింపకుము. (సెలా.)
6 సాయంకాలమున వారు మరల వచ్చెదరు; కుక్కవలె మొరుగుచు పట్టణముచుట్టు తిరుగుదురు.
7 వినువారెవరును లేరనుకొని వారు తమ నోటనుండి మాటలు వెళ్లగ్రక్కుదురు; వారి పెదవులలో
కత్తులున్నవి.
8 యెహోవా, నీవు వారిని చూచి నవ్వుదువు; అన్యజనులందరిని నీవు అపహసించుదువు.
9 నా బలమా, నీకొరకు నేను కనిపెట్టుకొనుచున్నాను; నా ఉన్నతమైన దుర్గము దేవుడే.
10 నా దేవుడు తన కృపతో నన్ను కలిసికొనెను; నాకొరకు పొంచియున్నవారికి సంభవించినదానిని దేవుడు
నాకు చూపించును
11 వారిని చంపకుము ఏలయనగా నా ప్రజలు దాని మరచిపోదురేమో. మాకేడెమైన ప్రభువా, నీ బలముచేత
వారిని చెల్లాచెదరు చేసి అణగగొట్టుము.
12 వారి పెదవుల మాటలనుబట్టియు వారి నోటిపాపమును బట్టియు, వారు పలుకు శాపములను బట్టియు,
అబద్ధములనుబట్టియు, వారు తమ గర్వములో చిక్కుబడుదురుగాక.
13 కోపముచేత వారిని నిర్మూలము చేయుము; వారు లేకపోవునట్లు వారిని నిర్మూలము చేయుము
దేవుడు యాకోబు వంశమును ఏలుచున్నాడని భూదింగతములవరకు మనుష్యులు ఎరుగునట్లు చేయుము
(సెలా.)
14 సాయంకాలమున వారు మరల వచ్చెదరు; కుక్కవలె మొరుగుచు పట్టణముచుట్టు తిరుగుదురు
15 తిండికొరకు వారు ఇటు అటు తిరుగులాడెదరు; తృప్తి కలుగనియెడల రాత్రి అంతయు ఆగుదురు.
16 నీవు నాకు ఎత్తయిన కోటగా ఉన్నావు; ఆపద్దినమున నాకు ఆశ్రయముగా ఉన్నావు.
నీ బలమునుగూర్చి నేను కీర్తించెదను; ఉదయమున నీ కృపనుగూర్చి ఉత్సాహగానము చేసెదను
17 దేవుడు నాకు ఎత్తయిన కోటగాను, కృపగల దేవుడుగాను ఉన్నాడు; నా బలమా, నిన్నే కీర్తించెదను.

# Psalms 59

To the chief Musician, Altaschith, Michtam of David; when Saul sent, and they watched the house to kill him.

1 Deliver me from mine enemies, O my God: defend me from them that rise up against me.

2 Deliver me from the workers of iniquity, and save me from bloody men.

3 For, lo, they lie in wait for my soul: the mighty are gathered against me; not for my transgression, nor for my sin, O LORD.

4 They run and prepare themselves without my fault: awake to help me, and behold.

5 Thou therefore, O LORD God of hosts, the God of Israel, awake to visit all the heathen: be not merciful to any wicked transgressors. Selah.

6 They return at evening: they make a noise like a dog, and go round about the city.

7 Behold, they belch out with their mouth: swords are in their lips: for who, say they, doth hear?

8 But thou, O LORD, shalt laugh at them; thou shalt have all the heathen in derision.

9 Because of his strength will I wait upon thee: for God is my defence.

10 The God of my mercy shall prevent me: God shall let me see my desire upon mine enemies.

11 Slay them not, lest my people forget: scatter them by thy power; and bring them down, O Lord our shield.

12 For the sin of their mouth and the words of their lips let them even be taken in their pride: and for cursing and lying which they speak.

13 Consume them in wrath, consume them, that they may not be: and let them know that God ruleth in Jacob unto the ends of the earth. Selah.

14 And at evening let them return; and let them make a noise like a dog, and go round about the city.

15 Let them wander up and down for meat, and grudge if they be not satisfied.

16 But I will sing of thy power; yea, I will sing aloud of thy mercy in the morning: for thou hast been my defence and refuge in the day of my trouble.

17 Unto thee, O my strength, will I sing: for God is my defence, and the God of my mercy.